# పారిశుద్ధ్యనికి ప్రాధాన్యత ఇవ్వాలి పేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేతా సత్య యాదవ్

**నారాయణపేట, వుదయం**




పారిశుధ్యం పట్ల అందరూ శ్రద్ధ తీసుకోవాలని ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలనీ నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ప్రజలకు సూచించారు. శుక్రవారం 18వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డు కౌన్సిలర్ రవితేజ యాదవ్ ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్యంపై వార్డు ప్రజలతో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కోసం సిబ్బంది, ప్రజలు పారిశుధ్యనికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఎవరి ఇంటి పరిసరాలు వారు శుభ్రంగా ఉంచు కోవా లని చెత్తను రోడ్డుపై వేయ కుండా చెత్త ట్రాక్టర్లలో వేసి శుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్యం పనుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ రవితేజ యాదవ్ మాట్లాడుతూ వార్డులో ప్రధానంగా డ్రైనేజీ సమస్య, తాగునీటి సమస్య ఉందని వాటిని పరిష్కరించాలని చైర్ పర్సన్ కొండా శ్వేతను కోరారు.సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని ఆమె తెలిపారు. ఈకార్య క్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# శత శాతం ఫలితాలు సాధించాలి

## ప్రధానోపాధ్యాయురాలు ఎం భారతి



**నారాయణపేట, వుదయం**

పదోతరగతి పరీక్షలలో శత శాతం ఫలితాలు సాధించా లని నారాయణ పేట మండ లం జాజాపూర్ పాఠశాల ఎచ్ ఎం భారతీ అన్నా రు.శుక్రవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతి మాట్లాడుతూ విద్యా ర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయవలెనని సూచించారు. పాఠశాలలో అందరూ విద్యార్థులు ఉత్తీర్ణులు అయి పాఠశాల కు గ్రామానికి మంచి పేరు తేవా లనికోరారు.జిల్లాస్థాయిలో మొదటి రెండు స్థానాల్లో ర్యాంకులు సాధించాలని పరీక్ష కేంద్రాలకు ఒక గంట ముందు వెళ్లాలని తెలియ జేశారు నిద్ర సమయానికి పోవాలని సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ భాను ప్రకాష్ మధుసూదన్ రావు లక్ష్మణ్ శ్రీదేవి ప్రతాప్ నరసిం హ నర్సింలు రఘురాం రెడ్డి శిరీష వెంకటేష్ సాయి కృష్ణ పాల్గొన్నారు.

# పది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట, వుదయం**



నారాయణపేట జిల్లాలో మార్చి14 నుంచి ఏప్రిల్ 16 వరకు జరిగే పదోతరగతి పరీక్షలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.జిల్లా పరిధిలోని 43 పరీక్ష కేంద్రాలలో నిర్వ హించే పదోవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) యాక్ట్ – 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపు లుగా వుండరాదని సూచిం చారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మునివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

# మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహణ

**చేవెళ్ల, వుదయం**



మహిళల భద్రతపై అవగాహన కల్పించే లక్ష్యంతో చెవెళ్ల డివిజన్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో జేబీఆర్ విద్యాసంస్థల్లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల జేబీఆర్ ఇంజినీరింగ్ కళాశాలజేబీ ఫార్మసీ కళాశాల విద్యార్థులకు మహిళల భద్రత, వేధింపుల నివారణపై అవగాహన,కల్పించారు.జేబీఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ, జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.జే. గాయత్రి నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, వేధింపుల నివారణతో పాటు మహిళల రక్షణలో చట్ట అమలు సంస్థల పాత్రపై వివరించారు.ఈ సందర్భంగా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. శ్యామ్ సుందర్ మాట్లాడుతూ... షీ టీమ్స్ కార్యకలాపాలు, మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, వేధింపులు ఎదురైనప్పుడు ఎలా ఫిర్యాదు చేయాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.తమ హక్కులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, అవసరమైనప్పుడు హెల్ప్లైన్లు మరియు ఫిర్యాదు వ్యవస్థలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని, అనుమానాస్పద లేదా అనుచిత ప్రవర్తన గమనించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతా చర్యలపై అవగాహన పెరగడంతో పాటు అవసరమైన సమయంలో పోలీసులను సంప్రదించే ధైర్యం పెరిగిందని కళాశాల యాజమాన్యం పేర్కొంది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన షీ టీమ్స్ అధికారులను అభినందించారు. కార్యక్రమం చెవెళ్ల డివిజన్ షీ టీమ్స్ అందించిన మార్గదర్శకత్వానికి కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమం ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్ వితరణ చేసిన కౌన్సిలర్

**నారాయణపేట, వుదయం**



నారాయణపేట పట్టణంలోని 7వ వార్డు అంగన్వాడీ కేంద్రానికి వేసవిని దృష్టిలో ఉంచుకుని చిన్నారుల కోసం వార్డు కౌన్సిలర్ నాదేపల్లి భరత్ ఫ్యాన్ ను వితరణ చేశారు. ఆఫ్యాన్ ను బి ఆర్ ఎస్ మహిళా నాయకురారులు పళ్ళ వాసంతిక శుక్రవారం అంగన్వాడి టీచర్ కు అందజేశారు.తన సూచన మేరకు ఫ్యాన్ వితరణ చేసిన కౌన్సిలర్ భరత్ కు వాసంతిక కృతజ్ఞతలు తెలిపారు.

# భారతినగర్‌లో అభివృద్ధి అంశాలపై కమిషనర్‌తో భేటీ

**రామచంద్రాపురం, వుదయం**



భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గురువారం సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనను కలిసి డివిజన్‌కు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా బాంబే కాలనీ రైతు బజార్‌లో దుకాణాల కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్‌ను కోరినట్లు ఆమె తెలిపారు. అలాగే భారతినగర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న హెచ్ఎండబ్ల్యూ ఎస్ ఎస్బీ పనులను త్వరగా ప్రాసెస్ చేసి సంబంధిత శాఖకు పంపించాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.ఈ సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు సింధు ఆదర్శ్ రెడ్డి వెల్లడించారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం..

## సర్పంచ్ శారద హరికిషన్ నాయక్

**వెల్దండ, వుదయం**



మండల పరిధి లోని తిమ్మినోనీ పల్లి గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణ రెడ్డి స హ కార ంతో మంజూరైన సీసీ రోడ్డు పనులను మాజీ సర్పం చ్ రామచంద్రా రెడ్డి సర్పంచ్ శారద హరి కిషన్ నాయక్ లు ప్రారం భించారు.గ్రామ అభి వృద్ధికి నిధులు మంజూరు చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.విడ తల వారీగా గ్రామా న్ని అన్ని విధాల అభి వృద్ధి చేస్తామని మాజీ సర్పంచ్ రామ చంద్రారెడ్డి సర్పంచ్ శారద హరి కిషన్ నాయక్ లు అన్నా రు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్య దర్శి అరుణ ఉప సర్పంచ్ శైలజ శేఖర్ వార్డు సభ్యులు కిషన్ రమేష్ రవీందర్ నాయకులు గోపాల్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రై డే ఫ్రైడే పై అవగాహన

**మహబూబ్ నగర్, వుదయం**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా శుక్రవారం మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ డివిజన్ లలో పరిశుభ్రత,డ్రై డే ఫ్రై డే అవగాహనకార్యక్రమాలు నిర్వహించారు. 22,44,45, 37,38,41 , 42 డివిజన్ లలో మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, కమిషనర్ రామానుజుల రెడ్డి లు పర్యటించారు. రోడ్డు వెంబడి ఉన్న పొదల నుతొలగించి, డ్రైనేజీలను శుభ్రం చేశారు డ్రై డే ఫ్రైడే లో భాగంగా నీటిని కుండిల్లో, ఖాళీ పత్రాలలో నిలువ ఉంచుకోవద్దని, అలా ఉంచుకోవడం వల్ల దోమలు పెరిగి వ్యాధులు వ్యాపించడం జరుగుతుందని, అందువలన నీటిని ఎప్పటికప్పుడు పారబోసి ఫ్రెష్ వాటర్ ని పట్టుకోమని ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. తర్వాత పట్టణంలోని మంచినీటి వాటర్ ట్యాంకులను క్లీన్ చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, కార్పొరేటర్స్, మున్సిపల్ ఇంజనీర్ మురళి మోహన్ రెడ్డి, ఏఈ వసంత, శానిటరీ ఇన్స్పెక్టర్స్ లక్ష్మణ్, శ్రీనివాస్ జి, వజ్ర కుమార్ రెడ్డి, టి పి బి ఓ సాయి కృష్ణ, ఆశా వర్కర్స్, ఆఫీస్ సిబ్బంది, ఎన్ సి సి స్టూడెంట్స్, సీనియర్ సిటిజెన్, ఆయా వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేయూత...

**రాయపర్తి, వుదయం**



రాయపర్తి మండలం 'మైలారం' గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి గారి అమ్మమ్మ గారు అయిన గుండాల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం, ఆయిల్ క్యాన్'నుఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, ఈదులకాంటి సంపత్ రెడ్డి, లేతకుల యకూబ్ రెడ్డి స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గద్వాలలో రేషన్ మాఫియా..?

## జిల్లా నుంచి సరిహద్దులు దాటిస్తున్న రేషన్ బియ్యం ముఠాలు



**గద్వాల, వుదయం**

జోగులాంబ గద్వాల జిల్లాలో రేషన్ బియ్యం మాఫియా సామ్రాజ్యం రోజు రోజుకు విస్తరిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు మాఫియా సభ్యులు తక్కువ ధరకు కొనుగోలు చేసి పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నట్టు సమాచారం. రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు సేకరించి, అధిక ధరలకు విక్రయించడం ద్వారా వ్యాపారులు భారీ లాభాలు ఆర్జిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ అక్రమ వ్యాపారానికి డీలర్లే ప్రధాన సూత్రధారులుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.మరోవైపు పౌరసరఫరాలు, రెవెన్యూ, పోలీస్, టాస్క్‌ఫోర్స్ శాఖల కొందరు అధికారులకు ప్రతినెల మామూలు చెల్లిస్తూ మాఫియా వ్యాపారం నిరభ్యంతరంగా కొనసాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.పక్క రాష్ట్రాలకు అక్రమ రవాణా..?పేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు డీలర్లు, మధ్యవర్తులు తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నట్టు తెలుస్తోంది. పేదల నుంచి సేకరించిన బియ్యాన్ని గ్రామాల పరిసరాల్లోని షెడ్డులు, వ్యవసాయ క్షేత్రాల్లో నిల్వ చేసి, అనంతరం బొలేరో వాహనాల ద్వారా తరలిస్తున్నట్టు సమాచారం.గద్వాల జిల్లాలో సేకరించిన బియ్యాన్ని కర్ణాటక, రాష్ట్రానికి తరలిస్తున్నట్టు తెలిసింది. పేదల బియ్యాన్ని రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నా సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకుల అండదండలు ఉండటంతో మాఫియా నిర్భయంగా వ్యవహరిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# చిన్నారి సాయి శ్రీ కి చేయూత

**మహబూబ్ నగర్, వుదయం**

వేడి నీటిలో పడి గాయాలైన చిన్నారి సాయి శ్రీ వయస్సు 38 నెలలు, బాలాజీతాండ, బాలనగర్ (మండలం) కి, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా కావాల్సిన సహాయం అందిస్తున్నామని, ఆకార్ ఆశ ఆసుపత్రి కూకట్పల్లిలో ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించడం జరుగుతుందని మిషన్ వాత్సల్య పథకం ఎస్ఓపి ప్రకారం తక్షణ ఉపశమనం క్రింద రూపాయలు.25000/–జిల్లా కలెక్టర్ ద్వారా ఆర్థిక సహాయం అందించడానికి చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. చిన్నారి సాయి శ్రీ కి వైద్యం అందిస్తున్న ఆసుపత్రులలో మోరల్ సపోర్ట్ కోసం రోజు ఒక సూపర్వైజర్ ,సోషల్ వర్కర్ ను అందుబాటులో ఉంచడం జరిగిందని ఈ సంఘటనకు బాధ్యులైన అంగన్వాడి టీచర్,అంగన్వాడీ హెల్పర్ పై చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా మహిళా,శిశు సంక్షేమ అధికారి జరీనాబేగం ఒకప్రకటనలో తెలిపారు.

# శ్రీరామనవమి ఉత్సవాలలో దుకాణాల ఏర్పాట్లకు వేలంపాట




**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**

శ్రీరామనవమి ఉత్సవాలలో దుకాణాల ఏర్పాట్లకు టెండర్లు నిర్వహించినట్టు శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం ఈవో బిల్లా శ్రీనివాస్, ఆలయ అర్చకులు నవీన్ కుమార్, శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు, మహాదేవపూర్ గ్రామ పరిధిలోని మందగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానములో మార్చి 26 వతేదిన జరగబోతున్న శ్రీ రామనవమి ఉత్సవ వేడుకలలో దుకాణాల ఏర్పాట్లపై మహాదేవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సిల్డ్ టెండర్ వేలం పాట కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు ఈ వేలంపాట కొబ్బరికాయలు పూజా సామాగ్రి 49500,రూ/, లడ్డు పులిహార 96000, రూ/, టెంట్ హౌస్ వంట పాత్రలో సప్లై 14600, రూ/,లైటింగ్ సౌండ్ సిస్టం 16,500 రూపాయలకు వేలంపాట జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా భానో అక్బర్ ఖాన్, గ్రామపంచాయతీ కార్యదర్శి, కల్పనా పాల్గొన్నట్లు ప్రకటనలో వెల్లడించారు.

# జడ్చర్ల మున్సిపాలిటీ నూతన భవనం ప్రారంభం

**మహబూబ్ నగర్, వుదయం**



జడ్చర్ల పట్టణం బాదేపల్లి లో నూతనంగా నిర్మించిన జడ్చర్ల పురపాలక సంఘం కార్యాలయం భవనాన్ని శుక్రవారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జడ్చర్ల పురపాలక సంఘం కౌన్సిలర్లు, ఛైర్పర్సన్, మున్సిపల్ అధికారులకు, జడ్చర్ల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. గత పది సంవత్సరాల బి. ఆర్.యస్ పాలనలో రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలో నెట్టారని, ఆ అప్పులకు ప్రతి సంవత్సరం సుమారు 75,000 కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటునప్పటికి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లో ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా గత రెండు సంవత్సరాలలో అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని మంత్రి చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500కే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి నాణ్యమైన ఉచిత సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతులకు ₹2 లక్షల వరకు రుణమాఫీ, సన్న రకం వడ్లు పండించే రైతులకు క్వింటాల్‌కు ₹500 ప్రోత్సాహకం, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.ఇవే కాకుండా ఇంకా అనేక కార్యక్రమాలు చేయాల్సి ఉందని ఆయన అన్నారు.దానికి ప్రజల మద్దతు కావాలని అన్నారు. గత సర్పంచ ఎన్నికల్లో, అలాగే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎన్నుకొని మరొక్కసారి వారి విశ్వాసాన్ని మా పార్టీ మీద చూపారు. అదే ప్రోత్సాహంతో మా ప్రభుత్వం గ్రామాలలో పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అందేలా చేయడానికి 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు స మ న్వయ ంతో పనిచేసి అట్టడుగు పేద ప్రజలకు సంక్షేమ మరియు అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, పురపాలక సంఘం కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసినందుకు మంత్రి జూపల్లి కృష్ణా రావుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మున్సిపల్ ఛైర్పర్సన్, కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.మున్సిపల్ ఛైర్పర్సన్ కోనేటి పుష్పలత మాట్లాడుతూ, మంత్రి జూపల్లి కృష్ణా రావు , ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వారి మార్గదర్శకత్వంలో ప్రజలకు అంకితభావంతో సేవ చేస్తామని తెలిపారు.అనంతరం కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులకు చీరలు, బట్టలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఇన్‌చార్జ్ జిల్లా పంచాయతీ అధికారి, జడ్పి సీఈఓ వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కొనేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పెన్సిల్ల పంపిణీ

## అంగన్వాడి పిల్లలకు బాలామృతం పంపిణీ

## సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్

**ఖానాపురం, వుదయం:**



మ ండ ల ంలోని కొత్తూరు గ్రామ హైస్కూల్లోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్ ప్యాడ్లను, పెన్నులను, పెన్సిలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ పరీక్షలు రాసేటప్పుడు విద్యార్థులు ఎలాంటి భయాందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడి టీచర్ కు ఆయాకు అంగన్వాడి పిల్లల విషయాల్లో పలు సూచనలు చేసి పిల్లలకు బాలామృతం, యూనిఫామ్ సర్పంచ్ చేతుల మీదుగా పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయ బృందము, కార్యదర్శి పులి స్రవంతి, ఉప సర్పంచ్ ఆరే సంపత్ కుమార్, అంగన్వాడీ టీచర్లు ఆయాలు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పింగిళి లో ఫ్రూట్స్ గార్డెన్!

**కాజీపేట, వుదయం:**



పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం ఎకో క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ కళాశాల ఎకో క్లబ్ ఆధ్వర్యంలో ఈ రోజు కళాశాలలో 99 డే ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా కళాశాల 60 వసంతలా సందర్భంగా 60 రకాల పండ్ల మొక్కలు నాటారు.మార్చ్, ఏప్రిల్ నెలలో పుట్టినరోజు జరుపుకుంటున్న కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి .చంద్రమౌళి , అధ్యాపకులు బాలరాజు, డా.లక్ష్మీకాంతం, డా. సునీత,డా. సామ్యూల్ ప్రవీణ్ కుమార్,రమేష్ కుమార్ ఇచ్చిన 60 ఫ్రూట్స్ మొక్కలను ఆవరణలో నాటడం నిజంగా అభినందనయం.

# పార్టీ కార్యకర్త కుటుంబనికి అండగా! ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, వుదయం:**



మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలో వార్డ్ నెంబర్ గద్దల యాకయ్య కుమారుడు గద్దల శోభన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హాస్పి టల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, ఈ రోజు వారిని పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్ స్థానిక నాయకులు, తదితరులు.

## బైకును ఢీ కొట్టిన లారీ ఒకరు మృతి ఇద్దరికి త్రీవ గాయాలు

**జోగిపేట్, వుదయం**



ఆందోల్ మండల పరిధిలోని సంగుపేట్ 161 రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది వీరి సొంత గ్రామం టేక్మల్ మండలం సంఘ తాండ కు చెందిన మన సింగ్ 36 సంవత్సరాలు అక్కడక్కడ భార్య కవిత 32 సంవత్సరాలు కొడుకు దినేష్ ఆరు సంవత్సరాలు స్వల్ప జారితో చిన్న కుమారుడు యువ గాయాలు అయి నట్లు జోగిపేట సీఐ సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన గాయాల పాలైన వారిని నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి సంగారెడ్డికి తరలి స్తున్నట్లు తెలిపారు తెలిపారు.

## కౌన్సిలర్లకు ఘన సన్మానం

**జహీరాబాద్, వుదయం**



జహీరాబాద్ పట్టణంలో ఇటీవల కాలంలో నూతనంగా ఎన్నికైనటువంటి మున్సిపల్ బిజెపి కౌన్సిలర్లకు ప్రముఖ సంఘ సేవకులు కాంట్రాక్టర్ రాజు పాటిల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం రాజా ప్యాలెస్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు పటేల్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి లో కౌన్సిలర్ ల పాత్ర ఎంతో ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్ కౌన్సిలర్లు అప్పం శ్రావణ్ కుమార్ బొగ్గుల సంతోష్ కుమార్ నాయకులు బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్‌లో ఫైర్ సేఫ్టీపై ముమ్మర తనిఖీలు
## 36 వాణిజ్య భవనాల పరిశీలన.. 16కు నోటీసులు

**అమీన్‌పూర్, వుదయం**




ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో అగ్ని భద్రతపై అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ పర్యవేక్షణలో ఏసీపీ, టీపీబీవో, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మొత్తం 36 వాణిజ్య భవనాలను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు, అగ్ని భద్రతా నిబంధనలు పాటించని 16 భవనాలను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేశారు. తక్షణమే ఫైర్ సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు.అగ్ని భద్రతను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.సర్కిల్ పరిధిలోని ప్రముఖ వాణిజ్య సంస్థల భవనాలను కూడా పరిశీలించారు. ట్రెండ్స్ భవనం సెల్లార్‌లో చెత్తాచెదారం పేరుకుపోయి ఉండటాన్ని గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. విజేత భవనంలో భద్రతా పరికరాల పనితీరును మేనేజర్ అధికారులకు చూపించారు.యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వాణిజ్య భవన యజమానులకు అగ్ని భద్రతపై అవగాహన కల్పించడం, సెల్లార్లలో ప్రమాదకర వస్తువులు నిల్వ చేయకుండా చూడటం, భద్రతా పరికరాల పనితీరును నిరంతరం పరిశీలించడం, లోపాలు ఉన్న భవనాలను నిర్ణీత గడువులో సరిదిద్దేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు.ప్రజల రక్షణే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్ డీఎం సువర్ణ చందు



**చేవెళ్ల, వుదయం:**

చేవెళ్ల మున్సిపల్ పరిధిలో 2వ వార్డు కౌన్సిలర్ డీఎం సువర్ణ చందు డిప్యూటీ ఫ్లోర్ లీడర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ అభివృద్ధి, ప్రజా సమస్యలు మరియు నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ స్టేట్ సెక్రటరీ కోనాపురం శశిపాల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్బంగా నిత్యావసర సరకులు పంపిణి చైర్మన్ నాగేష్ శెట్కార్



**నారాయణఖేడ్, వుదయం**

నారాయణఖేడ్ మున్సిపల్ లో రంజాన్ సందర్బంగా ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం సోదరి మణులకు శుక్రవారం నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్, యువనేత సాగర్ శెట్కార్ చేతులమీదుగా నిత్యావసర వస్తువులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో నారాయణఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, మైనుద్దీన్ క్కురెషి కమిటీ అధ్యక్షులు, యునుస్ ఉపాధ్యక్షులు, ఎం ఎ మాజీద్, యుంసుఫ్ క్కురేసి, సఫి క్కురెషి, మాజిద్దీన్, నుమాన్, సల్మాన్, జుబెర్, హశం అలీ,మొహీద్,గౌష్ చిస్తీ, ఖాజా భాయ్, ఇస్మాయిల్, రసీద్, మొయిన్ క్కురెషి, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి మండల ఎంఈఓ పై చర్యలు తీసుకోవాలి
### టెన్త్ క్లాస్ పర్మిషన్ లేకుండానే అడ్మిషన్స్ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల

**చేవెళ్ల, వుదయం**



శంకర్ పల్లి ఎంఈఓ, జన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ అక్బర్ పై విచారణ జరిపించాలని శుక్రవారండైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ నవీన్ నికోలాస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండల ఎంఈఓ, జన్వాడ గ్రామ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ అయినటువంటి ఎండీ. అక్బర్ పై విచారణ విచారణ జరిపించాలి. మండల ఎంఈఓ అక్బర్ 2015 ఆగస్టు నుండి శంకర్ పల్లి మండల ఎంఈఓ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు స్కూల్స్ కి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. 2009 విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా మండలంలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్లో బుక్స్ యూనిఫామ్స్ షూస్ అమ్ముతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. శంకర్ పల్లి మండల కేంద్రంలోని శ్రీ చైతన్య కార్పొరేట్ స్కూల్ కి ప్రస్తుతానికి కూడా టెన్త్ క్లాస్ పర్మిషన్ లేదు. అయినా టెన్త్ క్లాస్ అడ్మిషన్స్ తీసుకోవడం జరిగింది. దీనిపైన పిడిఎస్ యు నాయకులు ఎంఈఓ కి కాల్ చేస్తే పర్మిషన్ ఉంది అని చెప్పడం జరిగింది.అదేవిధంగా జన్వాడ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం వెచ్చించిన పియం శ్రీ నిధులు దాదాపు తొమ్మిది లక్షల రూపాయలను ఏమి చేశారు. వీటిపై విచారణ జరపాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) రంగారెడ్డి జిల్లా కమిటీ గా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ ఉన్నారు.

## నేటి నుండి పది పరీక్షలు ఏర్పాట్లు పూర్తి



**వెల్దండ, వుదయం**

నేటి నుండి మండల కేంద్రంలో నిర్వహించ నున్న పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు పరీక్షల నిర్వాహకులు శ్రావణ్ బాలేశ్వర్ రవీందర్ తెలిపారు. మండల కేంద్రంలో రెండు కేంద్రాలు ఉన్నాయని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 160 మోడల్ పాఠశాలలో 171 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు వారు పరీక్ష రాసే నెంబర్ పూర్తి చేశామని విద్యార్థులు ఎటువంటి ఒత్తిడిలకు లోను కాకుండా ప్రశాంతంగా పరీక్ష రాసుకోవాలని విద్యార్థులకు తెలిపినారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.. డీ ఈ ఓ విజయలక్ష్మి



**గద్వాల, వుదయం**

జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ రాష్ట్రంలో జరుగు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి కె. విజయలక్ష్మిహృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు జిల్లా విద్యాశాఖ అధికారి కె. విజయలక్ష్మిమాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ఆందోళన లేకుండా ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలి. మీరు సంవత్సరం పొడవునా చదివిన విషయాలను ప్రశాంతంగా గుర్తు చేసుకుని సమయాన్ని సక్రమంగా వినియోగిస్తూ సమాధానాలు రాయండి. అని అన్నారుఅదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులకు ధైర్యం చెప్పి, వారికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలి. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పట్టుదలతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆశిస్తున్నాను. అన్నారు మార్చి 14న ప్రారంభమై ఏప్రిల్ 16 వరకు నడుస్తాయని, జోగులాంబ గద్వాల జిల్లాలోని అన్ని పరీక్ష సెంటర్లలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి పేర్కొన్నారు ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా మొత్తం 8,110 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని పరీక్ష సెంటర్లు 40, పర్యవేక్షణ కై సూపరిండెంట్లు 40 మంది, ఇన్విజిలేటర్లు 440 మంది ఉంటారన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. ప్రతి కేంద్రం వద్ద తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలను కల్పించారు. పరీక్షల్లో మాస్అ కాపింగ్ జరుగకుండా పరీక్ష కేంద్రాల్లో నిరంతర సీసీటీవీ కెమెరాలతో నిఘా నిర్వహించామని విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రతి కేంద్రం వద్ద ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అందుబాటులో ఉంటారని అత్యవసర సమయాల్లో హెల్ప్‌లైన్ నంబర్ 9440081300 కు కాల్స్ చేసి తెలిపాలని విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని, సమయపాలన పాటించాలని డీ ఈ ఓ జిల్లా విద్యా శాఖ అధికారి విజయలక్ష్మి తెలపడం జరిగింది.

## గురువుల త్యాగం గొప్పది
### బెల్లాపూర్ లో స్వయం పరిపాలన దినోత్సవం

**నారాయణఖేడ్, వుదయం**



సంగారెడ్డి జిల్లామనుర్ మండలం బెల్లాపూర్ లోని శ్రీ శివ సాయి విద్యాలయం లో శుక్రవారం శ్రీ శివ సాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపు కోవడం తమకెంతో గర్వంగా ఉందని ఒక్కరోజు స్వయం పాలన దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ గ జి స్వాతి అను నన్ను ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సంజీవరెడ్డి ఎంపికచేయడం గర్వంగా ఉందని తెలిపారు. ఈఎంపిక నాలో స్ఫూర్తి నింపిందని సమాజంలో ఉన్నత స్థానంలో అధికారిగ ఎంపిక అయితే ఎంత గౌరవం ఉంటుందో తెలిసచ్చేలా గుర్తుచేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.విశ్వంలో గురువుల త్యాగం గొప్పదని, స్వయం పరిపాలన దినోత్సవం లో జిల్లా కలెక్టర్ గ జి స్వాతి అను నన్ను ఎంపిక చేసి సమాజంలో ఎదుగుదలకు ఈ బాధ్యత ఒక్క రోజు దక్కినగౌరవం జీవితంలో మర్చిపోలేను అన్నారు. వివిధ హోదాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి చూపిన మార్గంలో నడిచి సమాజంలో గౌరవపదమైన వృత్తిలో చేరే విధంగా మాకు ఎంతో నేర్పారని వారు అందించిన సేవలు జీవితంలో మర్చిపోలేమన్నారు. మండల విద్యాధికారిగా పి.సాయి శ్రీమంత్ రెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా జి.జశ్వంత్ తమ యొక్క విధులను నిర్వహించి ప్రతిభని చాటుకున్నారు కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మరియు పాఠశాల అధ్యాపక బృందం పర్యవేక్షించడం జరిగింది. అదేవిధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## చెరువులు, కుంటలు పరిసరాల్లోని చెత్త, పిచ్చి మొక్కలు తొలగింపు

**దమ్మపేట, వుదయం:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా దమ్మపేట గ్రామ పంచాయతీ పాలక వర్గం సభ్యులు చెరువులు, కుంటలు పరిసరాల్లోని చెత్తా చెదారం, పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమాన్ని శుక్రవారం పారిశుధ్య సిబ్బందితో కలిసి చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్గదాల రమాదేవి, రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, చాట్ల శ్రీను, దాసరోజు సరిత, గ్రామస్తులు దాసరోజు రాంబ్రహ్మం, శంకరివర అయ్యప్ప పాల్గొన్నారు.

## ఆనందంగా రంజాన్ జరుపుకోవాలి..



**లక్షెట్టిపేట్, వుదయం:**

రంజాన్ పండుగను ముస్లింలు ఆనందంగా జరుపుకోవాలని మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. శుక్రవారం స్థానిక ఐబి ఆవరణంలో రంజాన్ తోఫా పంపిణీలో కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పేద, మధ్యతరగతి ముస్లిం కుటుంబాలు ఆనందంగా రంజాన్ పండుగ జరుపుకునేందుకు ప్రతి సంవత్సరం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో కొక్కిరాల రఘుపతి రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లీం కుటుంబాలకు ప్రతి ఏటా రంజాన్ తోఫాను పంపిణీ చేస్తున్నామన్నారు. లక్షెట్టిపేటలో మొత్తం 823 మందికి చీరలు, 5 కిలోల బియ్యం, డ్రై ఫ్రూట్స్ తో కూడిన కిట్ ను అందిస్తునట్లు ఆమె వివరించారు. అనంతరం రంజాన్ తోఫాను ఆమె ముస్లింలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఆరీఫ్,రమేష్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మోత్కూరి రాజేశ్వరి వెంకటస్వామి గౌడ్, కౌన్సిలర్లు శనిగారపు చిన్నయ్య,తోట సువర్ణ,రాజేంద్ర ప్రసాద్, పెండెం పద్మ రాజు,సూరం చంద్రమౌళి, పర్వీన్ సుల్తానా, బిరుదుల సత్యనారాయణ, గోప సుజాత రమేష్, నాయకులు నాగ భూషణం, చింత అశోక్, ముక్రమ్ జా, సర్పంచ్ నల్లపు రజిత పోషమల్లు, సందెల సురేష్, నలిమేల రాజు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ల హెల్పర్ల జీతాలు పెంచాలి

**దమ్మపేట, వుదయం**



ఈ బడ్జెట్ సమావేశాల్లోనే అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్కు 18 వేల రూపాయల వేతనం పెంచాలని ఇతర సమస్యల పరిష్కారం కోసం ఐ సి డి ఎస్ కు సరిపడా నిధులు కేటాయించాలని శుక్రవారం గండుగులపల్లిలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు హెల్పర్స్ అనేక వేల నుండి పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని నేటికీ వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల వాగ్దానం మేరకు అంగన్వాడి టీచర్లు హెల్పర్లకు 18 వేల రూపాయల వేతనం పెంచుతామని చట్టబద్ధ సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పైగా అవుతున్నప్పటికీ వాగ్దానాలు మర్చిపోయారని అన్నారు. ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని మార్చి 16 నుండి ఒక పూట బడిని నిర్ణయించాలని, మే నెల అంతా టీచర్లకు హెల్పర్స్ కు ఇద్దరికీ ఒకేసారి సెలవులు ఆటంకాలు లేకుండా అమలు చేయాలని అన్నారు. మినీ టీచర్స్ ఏరియాస్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పిఆర్సి ఏరియాస్ తదితర డబ్బులు సంవత్సరల తరబడి పెండింగ్లో ఉండటం వలన అంగన్వాడి ఉద్యోగులు ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. అంగన్వాడి ఉద్యోగులు సమస్యలు పరిష్కరించే విధంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు సూరమ్మ, జ్యోతి, జయ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డల ప్రాణాలతో ఆడుకుంటే సహించేది లేదు

**దమ్మపేట, వుదయం:**



అశ్వారావుపేట(నియోజకవర్గం),దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురైన విదార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా అడిగి తెలుసుకొని అక్కడ ఉన్న విద్యార్థులను అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు.విద్యార్థులతో మాట్లాడారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తోందని. ఎటు చూసినా ఫుడ్ పాయిజన్లు అయ్యి విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతుంటే కనీసం పట్టించుకోడానికి సైతం ఎవరు ముందుకు రావడంలేదని కేంద్ర ప్రభుత్వం భారీ నిధులు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప అక్కడ విద్యార్థులు ఏం తింటున్నారో పర్యవేక్షించే నాధుడే లేదని...రాష్ట్ర ప్రభుత్వానికి కూల్చడాల మీద ఉన్న శ్రద్ధ చదువుకునే విద్యార్థుల మీద రాష్ట్ర ప్రజల మీద లేదని.కుళ్ళిన కూరగాయలతో నాణ్యత లేని భోజనం పెట్టి ఎవరి ప్రాణాలు తీయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 30 మంది గిరిజన విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారంటే అది సిబ్బంది నిర్లక్ష్యమే కాదని ప్రభుత్వాల అసమర్థత కూడా అని.విద్యార్థులు ఆసుపత్రి పాలవుతుంటే సిబ్బంది ఫోన్లలో మునిగిపోవడం దారుణమని. విద్యారంగాని నెంబర్ వన్ గా మార్చేస్తా అని పదే పదే గొప్పలు చెప్పుకునే వారు ఎటు వెళ్ళారో తెలియడం లేదని ఎంతసేపు ముందు చూపుతో సంపాదించడమే కాకుండా వెనక ఏం జరుగుతుందో కూడా చూసుకోవాలని.తల్లి దండ్రులు సైతం భయపడే పరిస్థితి నెలకొందని, తక్షణమే బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని.ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరిపించి విద్యార్థుల భద్రతకు భరోసా ఇవ్వాలని.గిరిజన బిడ్డల ప్రాణాలతో ఆడుకుంటె సహించేది లేదని అన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన 41 గ్యాస్ సిలిండర్లు సీజ్

**సూర్యాపేట, వుదయం**



సూర్యాపేట పట్టణంలో అక్రమంగా నిల్వ ఉంచిన 41 గ్యాస్ సిలిండర్లను పోలీసులు సీజ్ చేశారు. నమ్మదగిన సమాచారంతో పట్టణంలోని పీఎస్ఆర్ సెంటర్ వద్ద ఉన్న ఓ షాపులో పట్టణ పోలీసులు, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 21 గృహ వినియోగ సిలిండర్లు, 20 వాణిజ్య సిలిండర్లు అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు.ఈ ఘటనకు సంబంధించి అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపీఎస్ తెలిపారు. గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎస్పీ తెలిపారు. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగించరాదని సూచించారు. గ్యాస్ ఏజెన్సీలు అప్రమత్తంగా ఉండాలని, నకిలీ వ్యక్తులకు సిలిండర్లు ఇవ్వకూడదని హెచ్చరించారు.

## మధిర రూరల్ పోలీస్ స్టేషన్‌లో మామిడి మొక్కలు నాటిన
### ఏసీపీ సారంగపాణి





**మధిర, వుదయం**

ఖమ్మం జిల్లా మధిర రూరల్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏసీపీ సారంగపాణి ఆధ్వర్యంలో మామిడి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా ఏసీపీ సారంగపాణి పేర్కొన్నారు. చెట్లు నాటడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రతిజ్ఞ చేశారు. చెట్లు పెంచడం ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సీఐ మధు టౌన్ సిఐ రమేష్ ఎస్సైలు లక్ష్మీ భార్గవి, రమేష్, వెంకన్న, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ పరిస్థితిలను అర్థం చేసుకునే డిమాండ్ ఉన్న పంటలకు వైపు చూపాలి

**ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు సైతం సాగు చేపట్టి రైతులు ఆదాయం పొందవచ్చు...**

**ఆధునిక కాలంలో మారుతున్న నూతన సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయ సాగు చేయాలి...**

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**




జగిత్యాల మార్చి 13 (వుదయం ప్రతినిధి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ వారి ఆధ్వర్యంలో రైతు విజ్ఞాన యాత్ర శిక్షణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు సిద్దిపేట జిల్లా నరిమెట్టలో ఆయిల్ ఫేడ్ ఫ్యాక్టరీ సందర్శన శిక్షణ మార్కెటింగ్ అవగాహన కార్యక్రమానికి వెళుతున్న బస్సును జెండా ఊపి ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మారుతున్న నూతన సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయ సాగు చేయాలని రైతులు వ్యవసాయ సాగు లో ఆదాయం అర్జించాలంటే మార్కెట్ పరిస్థితులు అర్థం చేసుకొని డిమాండ్ ఉన్న పంటల వైపు మొగ్గు చూపాలని నేడు దేశంలో అత్యధిక డిమాండ్ ఉన్న పంట ఆయిల్ ఫామ్ సాగు అని ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు సైతం సాగు చేపట్టి రైతులు ఆదాయం పొందవచ్చునన్నారు జిల్లా రైతులు ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి సారించాలన్నారు శిక్షణ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి జిల్లా ఉద్యాన శాఖ అధికారి లత సాంకేతిక ఉద్యాన అధికారి శ్యాంప్రసాద్ హార్టికల్చర్ అధికారి స్వాతి జిల్లా రైతులు తదితరులు పాల్గొన్నారు

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ముందస్తు చర్యలు తీసుకోవాలి...

**మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి లేఖ రాసిన ఎంపీ అర్వింద్ ధర్మపురి**



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) రాబోయే గోదావరి పుష్కరాలు?2027ను దృష్టిలో ఉంచుకుని నిజామాబాద్ పార్లమెంట్ పరిధి లోని గోదావరి నది తీర ప్రాంతాల్లో ఉన్న ఘాట్ ల వద్ద సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ మేరకు రాష్ట్ర రోడ్లు అండ్ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఎంపీ ధర్మపురి అరవింద్ లేఖ రాశారు నిజామాబాద్ జగిత్యాల జిల్లాల్లో గోదావరి తీరం వెంట ఉన్న ఘాట్ లకు కోట్లాది భక్తులు వచ్చే అవకాశం ఉందని ఎంపీ తెలిపారు ముఖ్యంగా కందకుర్తి పోచంపాడ్ తడపాకల్ వాల్గొండ వంటి ప్రధాన ఘాట్ ల వద్ద భారీగా భక్తుల రద్దీ ఉండనున్నందున ఈ ప్రాంతాల్లో ప్రత్యేకంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు ఘాట్ ల అభివృద్ధి రహదారుల విస్తరణ ట్రాఫిక్ నిర్వహణ తాగునీరు మరుగుదొడ్లు పారిశుధ్య సదుపాయాలు పోలీస్ భద్రత సీసీ కెమెరాలు వైద్య శిబిరాలు అంబులెన్స్ లు అగ్నిమాపక సేవలు విద్యుత్ సరఫరా హైమాస్ట్ లైట్లు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు పార్కింగ్ ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు పుష్కరాల సమయంలో కోట్లాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి పనులను మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు

# పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలి...

**ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి...**

**ఉత్తమ ఫలితాలు సాధించి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తాం...**

**గ్రామ సర్పంచ్ సరికెళ్ల లతిక నరేష్**





కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) తేదీ 14 3 2026 శనివారం నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు సంబంధం అవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన మోహన్ రావు పేట గ్రామ సర్పంచ్ సరికెళ్ల లతిక నరేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఇలాంటి ఒత్తిడిలకు గురికాకుండా పరీక్షలు రాయాలని చదువులు నేర్పిన గురువులకు తల్లిదండ్రులకు కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామానికి మొదటి స్థానం వచ్చేలా కృషి చేయాలని విద్యార్థులను కోరారు అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్స్ పెన్నులు పంపిణీ చేశారు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించబోయే విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరికెళ్ల లతిక నరేష్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# చదువు తోపాటు సంస్కారం అవసరమే...

**జిల్లా విద్యాధికారి రాము**



జగిత్యాల మార్చి 12 (వుదయం ప్రతినిధి) చదువు తోపాటు సంస్కారం అలవాటు చేసుకోవాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము అన్నారు పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ క్యాంపులో గురువారం 10వ తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు ఎలాంటి ఒత్తిడి లేకుండా రాయాలన్నారు అదేవిధంగా పరీక్షల తర్వాత మరుసటి రోజు పాఠశాలకు వచ్చి తదుపరి సబ్జెక్టు ప్రిపేర్ కావాలని సందేహాలున్నచో ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు అనంతరం విద్యార్థులకు జిల్లా విద్యాధికారి హాల్ టికెట్స్ పరీక్షా ప్యాడ్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు ఉపాధ్యాయులు బాసిత్ శ్రీదేవి శ్రీలత గంగయ్య షబానా పవన్ ప్రభాకర్ షకీల్ అనుజ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# వరకట్న వేధింపులు దాడి కేసులో నిందితుడికి 6 నెలల జైలు శిక్ష...

కోరుట్ల మార్చి 12 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన రోజాకు అదే గ్రామానికి చెందిన గంగాధర్ తో 2001 సంవత్సరంలో వివాహం జరిగింది వివాహ ఆనంతరం గంగాధర్ మద్యానికి బానిసై రోజాను తరచూ వేధిస్తూ కొట్టడం తిట్టడం ప్రారంభించారు అదనంగా కట్నం తీసుకురావాలని ఒత్తిడి చేస్తూ ఆమెను వేధించేవాడు ఈ వేధింపులను తట్టుకోలేక రోజా తన ఇద్దరు పిల్లలను తీసుకుని రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో తన అమ్మమ్మ వద్ద నివసిస్తూ బీడీలు తయారు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేది ఈ క్రమంలో 20 11 2013 తేదీన రోజా తన ఇంటి వద్ద ఉండడం గమనించిన గంగాధర్ అక్కడికి వెళ్లి ఆమెపై దాడి చేసి చంపేందుకు ప్రయత్నించారు ఈ ఘటనను అడ్డుకునేందుకు వచ్చిన రోజా అక్క అమ్మమ్మను కూడా బెదిరించారు ఇట్టి వరకట్న వేధింపులు తన భర్త వల్ల తనకు ప్రాణ హాని ఉందని బాధితురాలి ఫిర్యాదు మేరకు రాయికల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి నిందితుడు గంగాధర్ (35)ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు అనంతరం కేసును విచారించిన జగిత్యాల అదనపు జూనియర్ సివిల్ జడ్జి అండ్ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి శ్రీనిజ కోహిర్కర్ సాక్ష్యాలను పరిశీలించి నిందితుడిపై ఆరోపణలు రుజువు కావడంతో అతనికి 6 నెలల శిక్ష విధిస్తూ గురువారం తీర్పు వెలువరించారు

# పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నుల పంపిణీ...



మెట్పల్లి మార్చి 13 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణంలోని 15వ వార్డు చావిడి వద్ద ఉన్న ఉర్దూ మీడియం పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేశారు త్వరలో ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని 15వ వార్డు కౌన్సిలర్ అరిగెల అనూష రాకేష్ సైనిక్ ఫౌండేషన్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు అరిగెల రాకేష్ మాట్లాడుతూ విద్య నేటి సమాజంలో ఎంతో ముఖ్యమని. విద్య ద్వారా సమాజంలో గౌరవం లభిస్తుందని తెలిపారు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు అలాగే రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం విద్యార్థులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో అరిగెల రాకేష్ తో పాటు పాఠశాల యాజమాన్యం ఇతరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మార్చి 12 (వుదయం ప్రతినిధి) మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హైదరాబాద్ గాంధీభవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

# రాజ్యాంగంకు విరుద్ధంగా 22వ వార్డు కౌన్సిలర్ భర్త టేకుల నరేష్...



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ మహిళల హక్కుల్ని కాలరాస్తున్న 22వ వార్డు కౌన్సిలర్ భర్త టేకుల నరేష్ కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సమక్షంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు బిఆర్ఎస్ కౌన్సిలర్ గా గెలుపొందిన 22వ వార్డు కౌన్సిలర్ కు గౌరవం దక్కలేదని మహిళా కౌన్సిలర్ భర్తలు అన్ని తామై మహిళా కౌన్సిలర్ ను పక్కన పెట్టి ఎటువంటి అధికారం లేకున్నా కౌన్సిలర్ల భర్తలు కౌన్సిలర్ గా వ్యవహరిస్తూ అన్ని వారే చేస్తున్నారు మహిళల్ని గౌరవించాలని కౌన్సిలర్ గా ఎవరైతే గెలిచారో వారే అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలి కానీ కోరుట్ల పట్టణ 22వ వార్డులో విచిత్రమైన సంఘటన టేకుల శిరీష బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ గా గెలిచారు కానీ కనుచూపుమేరకు ఇప్పటివరకు కౌన్సిలర్ టేకుల శిరీష ఎవరికి అందుబాటులో లేరు వారి భర్త నరేష్ మహిళలని అగౌరపరుస్తున్నారన్న విధంగా అన్ని తానే చేస్తున్నాడు కౌన్సిలర్ గా గెలిచిన శిరీషకి ఎక్కడా కూడా అభివృద్ధి పథకంలో గానీ గవర్నమెంట్ స్కీం లలో గాని మహిళా కౌన్సిలర్ కు దక్కాల్సిన గౌరవం దక్కనివ్వకుండా అన్ని తానే చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ మాజీ కౌన్సిలర్ బిజెపి మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్ ఖండిస్తున్నారు ఇప్పటికైనా కౌన్సిలర్ గా గెలిచిన మహిళలకు అవకాశం ఇవ్వాలని భర్తలు ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనకూడదని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను 22వ వార్డు కౌన్సిలర్ టేకుల శిరీష భర్త టేకుల నరేష్ పంపిణీ చేయడం ఏంటని ప్రశ్నించారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు...

**వివిధ రంగాల మహిళా మూర్తులకు అవార్డుల ప్రధానం**



జగిత్యాల మార్చి 13 (వుదయం ప్రతినిధి) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో మహిళ విజేతలను గౌరవిస్తూ పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించారు ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథులుగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత అదన కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజా గౌడ్ లు విచ్చేశారు ఆర్థిక సామాజిక సాంస్కృతిక రంగాలలో విశేష కృషిచేసిన మహిళలకు ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులకు అవార్డులను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదిగి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని మహిళల శక్తి సామర్థ్యాలు అనంతరం వారికి సరైన ప్రోత్సాహకం అందిస్తే అద్భుతాలు సూచిస్తారన్నారు ఈ ఏడాది మహిళా దినోత్సవ థీమ్ గివ్ టు గేమ్ (ఇవ్వడం ద్వారా పొందడం) కు అనుగుణంగా మహిళలకు మనం ఎంత సహాయం అందిస్తే సమాజం అంత అభివృద్ధి చెందుతుందని తెలిపారు అనంతరం అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పార్లమెంట్ వరకు వెళ్తున్నారు మహిళల్లో ఉన్న అత్యుత్తమ శక్తిని చూసి కొందరు భయపడుతున్నారు మహిళలు ధైర్యంగా ఉండి తోటి మహిళలకు అండగా నిలవాలని ఆలోచనల్లో ఆధునికత ఉండాలి కానీ అది కేవలం చదువు వల్లే రాదు మనసు మార్చుకోవడం వల్ల వస్తుంది అనే సందేహాన్ని ఇచ్చారు పురస్కార గ్రహీతలు ఆర్థిక రంగం (ఇంటర్ ప్రీమియం షిప్) మెట్పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామానికి చెందిన నాంపల్లి స్రవంతి నగల తయారీ కేంద్రం ద్వారా పదిమంది మహిళలకు ఉపాధి కనిపిస్తున్నందుకు కోరుట్ల పట్టణానికి చెందిన అప్రోచ్ జూట్ బ్యాగుల తయారీ కేంద్రం స్థాపించి పలువురు మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తున్నందుకు సాంస్కృతిక రంగంలో తిప్పన్నపేట ఉపాధ్యాయులు ఏ అనిత ప్రముఖ రచయితగా తెలుగు సాహిత్యానికి చేస్తున్న కృషికి గుర్తింపుగా సామాజిక సేవా రంగం కోట అనిత సంచార జాతుల అభివృద్ధి వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు చేసిన కృషికి గాను కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి ధర్మపురి మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి జిల్లా సంక్షేమ అధికారి కే రాజకుమార్ బీసీ వెల్ఫేర్ అధికారి సునీత మోప్మా ఏవో శ్రీనివాస్ ఇతర అధికారులు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు సభ అనంతరం ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులను సత్కరించారు

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల మార్చి 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూర్ రోడ్డు లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణం మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా 75 లక్షల 8 వేల 700 వందల రూపాయల విలువగల 75 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు ఎంతో సహాయపడుతున్నాయన్నారు అలాగే గర్భిణీ స్త్రీలు పసి బిడ్డల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు

# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి...

**తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**




జగిత్యాల మార్చి12 (వుదయం ప్రతినిధి) రిటైర్ అయిన ఉద్యోగుల పెన్షన్ ప్రయోజనాలు దాచుకున్న సొమ్ము వంటి బెనిఫిట్లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథి గా పాల్గొన్నారు సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పిసి హన్మంత్ రెడ్డి అధ్యక్షత వహించారు ఉద్యోగ విరమణ పొందిన 26 మంది ఉద్యోగులకు సభ్యత్వం అందజేసి 2026 డైరీలను మెమోంటోలు హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేసి సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన రెండేళ్లుగా రాష్ట్రంలో 14 వేల మంది ఉద్యోగులు ఉద్యోగ విరమణ చెందినా వాళ్లకు రావాల్సిన గ్రాట్యూటీ కమ్యూటెడ్ పెన్షన్ జిపిఎఫ్ లీవ్ ఎన్ క్యాష్ మెంట్ అన్నీ కలిసి ఒక్కొక్కరికి సరాసరి 50 లక్షల రూపాయల వరకు ఉంటుందని ప్రస్తుతం వీరందరికీ నెల వారీ పెన్షన్ మాత్రమే వస్తున్నదని ప్రభుత్వం స్పందించి ప్రతి నెలా ఉద్యోగ విరమణ చేస్తున్న వారికి ఎప్పటికప్పుడు బెనిఫిట్స్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి హన్మంత్ రెడ్డి సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్ కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం నాయకులు పూసాల అశోక్ రావు ఎండి యాకూబ్ వెలముల ప్రకాష్ రావు సంజీవ రావు సత్యనారాయణ కట్ట గంగాదర్ పబ్బా శివానందం కుందేళ్ల మురళి ఉప్పుగళ్ల మురళి ఏనుగంటి రాములు ప్రసాద్ రజాక్ సయ్యద్ యూసుఫ్ ఎండి ఇక్బల్ కరుణ విజయలక్ష్మి వీరారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# ముగిసిన ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు...

జగిత్యాల మార్చి 13 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించారు జనరల్ కోర్సులకు సంబంధించి 5671 మంది విద్యార్థులకు గాను 5571 మంది విద్యార్థులు హాజరు కాగా 100 విద్యార్థులు గైర్హాజరయ్యారు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 546 మంది విద్యార్థులకు గాను 494 మంది విద్యార్థులు హాజరు కాగా 52 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు మొత్తంగా 97.55శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు శుక్రవారం తో జనరల్ విభాగానికి చెందిన ద్వితీయ సంవత్సర పరీక్షలు ముగిసినవి ఎవరైనా విద్యార్థులు పరీక్షలు సరిగా వ్రాయలేదని అనుకుంటున్న వారు మే నెలలో జరుగబోయే సప్లిమెంటరీ పరీక్షలకు సన్నద్ధం కావాలని సమయాన్ని వృదా చేయరాదని పరీక్షల కన్వీనర్ బి నారాయణ సూచించారు ఎలాంటి అనుచిత నిర్ణయాలు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని విద్యార్థులు ఏదైనా మానసిక ఒత్తిడి కి లోనవుతున్న వారు టెలి మానస్ సహాయ కేంద్రం నెంబర్ 14416 కి ఫోన్ చేసి మానసిక వైద్యుల సహాయం పొందగలరని జిల్లా పరీక్షల కన్వీనర్ తెలిపారు

# నేరాల నివారణ తో పాటు నేరాలను త్వరితగతిన ఛేదించాలి...

### జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను విజయవంతం చేయాలి...

### రంజాన్ శ్రీరామనవమి హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలి...



జగిత్యాల మార్చి 12 (వుదయం ప్రతినిధి) సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు సిబ్బంది పని చేయాలని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ సూచించారు గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్ లో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పోలీస్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు గత నెలలో నమోదైన నేరాలపై సమగ్రంగా చర్చించిన ఎస్పీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి వాటి సంఖ్యను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ముఖ్యంగా పోక్సో గ్రేవ్ నాన్ గ్రేవ్ ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్ షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు మహిళలు చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి నాణ్యమైన సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని పేర్కొన్నారు సివిల్ భూ వివాదాలపై అనుసరించాల్సిన ప్రామాణిక విధానాలు (ఎస్ఓపి) పై పోలీస్ అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు సైబర్ నేరాలపై నమోదైన పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించి బాధితులకు డబ్బులు తిరిగి అందేలా బ్యాంకు ఖాతాలను డీ ఫ్రీజ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు రాబోయే నేషనల్ లోక్ అదాలత్ (28 మార్చి 2026) సందర్భంగా పరిష్కరించ గల కేసులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు జిల్లాలో వివిధ కేటగిరీ లలో ఉన్న హిస్టరీ షీట్లను సమీక్షించి నేరస్తుల కదలికలపై నిఘా పెంచాలని సూచించారు అలాగే జిల్లాల రాష్ట్ర సరిహద్దుల నుంచి వచ్చే గంజాయి సరఫరా మార్గాలను గుర్తించి కీలక వ్యక్తులపై కేసులు నమోదు చేసి రవాణాను కట్టడి చేయాలని ఆదేశించారు దొంగతనాల నివారణకు పగలు రాత్రి పెట్రోలింగ్ ను మరింత అప్రమత్తంగా నిర్వహించాలని సూచించారు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజులలో పోలీస్ శాఖ తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని ఎస్పీ సూచించారు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రణాళికను చేపట్టిందని తెలిపారు ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం నేరాలను నియంత్రించడం సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం రోడ్డు భద్రతా చర్యలను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు ఇటీవల జరిగిన మహాశివరాత్రి ధర్మపురి బ్రహ్మోత్సవాలు పెద్దపూర్ జాతర వేడుకలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ఎస్పీ తెలిపారు అదే స్ఫూర్తితో రానున్న రంజాన్ శ్రీరామనవమి హనుమాన్ జయంతి ఉత్సవాలను కూడా ప్రణాళిక ప్రకారం నిర్వహించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు ఎక్కడా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అన్ని స్థాయిల్లో సమన్వయంతో పని చేయాలని సూచించారు ఈ సమావేశంలో డిఎస్పీలు వెంకటరమణ రఘు చందర్ రాములు ఇన్స్పెక్టర్లు ఎస్ఐ లు పాల్గొన్నారు

# గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయూత...

### ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల మార్చి 12 (వుదయం ప్రతినిధి) జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో జగిత్యాల పట్టణానికి చెందిన 4 గురు గల్ఫ్ కార్మికులు గల్ఫ్ లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు మంజూరు కాగా మొత్తం నలుగురికి 20 లక్షల రూపాయల విలువ గల ప్రొసీడింగ్ కాపీలను భాధిత కుటుంబ సభ్యులకు జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణ రూరల్ అర్బన్ మండలానికి చెందిన 10 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది ఉపాధి నిమిత్తం గల్ఫ్ కి వెళ్లి ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల పరిహారం చాలా గొప్ప కార్యక్రమం అన్నారు ఏడు గల్ఫ్ దేశాలలో మరణించిన గల్ఫ్ కార్మికులు ఆరు నెలల వ్యవధిలో దరఖాస్తు చేసుకోవడంతో 5 లక్షలు పరిహారం అందుతుందని గత దశాబ్ద కాలం నుండి గల్ఫ్ సంఘాల ఎన్నారై సంఘాలు ఎన్నారై పాలసి కోసం అనేక మార్లు వినతి సమర్పించారు ముఖ్యమంత్రి గల్ఫ్ కార్మికుల భాధలను అర్థం చేసుకొని 5 లక్షలు అందజేయటం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా భరోసా ఇచ్చారు గత ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తూ పేదింటి ఆడబిడ్డకు ముఖ్యమంత్రి అండగా నిలిచారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ తహసీల్దార్ రాం మోహన్ సీనియర్ నాయకులు బాలే శంకర్ మహేశ్వర్ రావు బాల ముకుందం గడ్డం నారాయణ రెడ్డి సర్పంచుల ఫోరమ్ కట్ట రాజేందర్ సర్పంచ్ లు గోడిసెల గంగాధర్ మహేష్ ప్రకాష్ జమున రాజేందర్ ములసపు మహేష్ సంగేపు మహేష్ ఆనంద్ రెడ్డి కౌన్సిలర్ లు పవిత్ర మహేష్ హరీష్ నాయకులు ఆరుముల్ల పవన్ రాజశేఖర్ రెడ్డి మహేందర్ రాజేశ్వర్ రెడ్డి శరత్ రావు మల్లారెడ్డి సురేందర్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై అపోహాలు నమ్మొద్దు... జిల్లాల్లో కొరత లేదు...

### పానిక్ బుకింగ్ లను నియంత్రించాలి...

### జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాలి...




జగిత్యాల మార్చి 13 (వుదయం ప్రతినిధి) రబీ పంటలకు సాగునీటి సరఫరా తాగునీటి అందుబాటు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎల్పీజీ గ్యాస్ సరఫరా అంశాలపై హైదరాబాద్ నుండి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వర్ రావు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె రామకృష్ణ రావు ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో జగిత్యాల కలెక్టరేట్ నుండి జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై రాష్ట్రంలో ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు అమెరికా ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడిందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని తెలిపారు ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని ఎలాంటి అపోహలను నమ్మవద్దని సూచించారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 810 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందని రాష్ట్రంలో కోటి 29 లక్షల ఎల్పీజీ కనెక్షన్లు ఉండగా రోజుకు సుమారు 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతోందని వివరించారు రాష్ట్రంలోని బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా గ్యాస్ కొరత నమోదు కాలేదని తెలిపారు అయితే సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారం వల్ల వినియోగదారులు అవసరానికి మించి గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకుంటున్నారని దీని వల్ల పానిక్ బుకింగ్ పరిస్థితులు ఏర్పడుతున్నాయని మంత్రి తెలిపారు అందువల్ల పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకు ఒకసారి గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒకసారి మాత్రమే ఎల్పీజీ సిలిండర్ బుక్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు గృహ వినియోగదారు లతో పాటు ఆసుపత్రులు విద్యా సంస్థలు వృద్ధాశ్రమాలు ఇతర ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో గ్యాస్ సరఫరా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు గ్యాస్ కొరత పేరుతో అక్రమంగా నిల్వ చేయడం మళ్లించడం లేదా బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు ఇప్పటి.వరకు రాష్ట్రంలో ఇలాంటి అక్రమాలకు సంబంధించి 288 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు గ్యాస్ సరఫరా పరిస్థితిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హై లెవల్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు రాష్ట్ర స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తామని తెలిపారు అదే విధంగా ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి ఎల్పీజీ గ్యాస్ నిల్వలు సరఫరా పరిస్థితులను ప్రతిరోజూ సమీక్షించాలని అధికారులకు సూచించారు జిల్లాల్లో గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లతో తక్షణమే సమావేశాలు ఏర్పాటు చేసి సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు ప్రజలకు సరైన సమాచారం చేరేలా సమాచార ప్రజా సంబంధాల శాఖ (ఐ అండ్ పిఆర్) సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురి కావాల్సిన అవసరం లేదని అవసరమైనంత సరఫరా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంట లతో పాటు ప్రత్యామ్నాయ పంటలను కూడా సాగు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు వాతావరణ పరిస్థితులు మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పశుసంవర్ధక పాడి పరిశ్రమ కోళ్లు పెంపకం మత్స్యరంగాలను అభివృద్ధి పరచడం ద్వారా రైతుల ఆదాయం పెంచవచ్చని తెలిపారు రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా విభిన్న రంగాల్లో అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆధునిక వ్యవసాయ పద్ధతులను పరిచయం చేయాలని అధికారులను ఆదేశించారు వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో సమన్వయం చేసుకొని వారికి అవసరమైన సలహాలు సాంకేతిక సహాయం అందించాలన్నారు రైతులు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకొని వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని మంత్రి సూచించారు రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు గ్రామ స్థాయిలో రైతులకు మార్గ నిర్దేశం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అష్టలక్ష్మి అమ్మవార్లకు సారె ఒడిబియ్యం సమర్పణ...

### శ్రీ చక్రాలకు మహా కుంకుమార్చన కార్యక్రమం...



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో అమ్మవారికి ప్రీతి ప్రథమైన శుక్రవారం సందర్భంగా శ్రీ లలిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి సత అష్టలక్ష్మి అమ్మవార్లకు సారె ఒడిబియ్యం సమర్పణ శ్రీ చక్రాలకు మహా కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు బ్రిటీ కార్యక్రమంలో పట్టణ పరిసర గ్రామాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మి సహిత అష్టలక్ష్మి అమ్మవార్లకు సారె ఒడిబియ్యాన్ని సమర్పించి శ్రీ చక్రాలకు మహా కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర బూరుగు తిరుమల్ గాయత్రి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం అమ్మవారికి ప్రీతిపతమైన రోజు కాబట్టి అమ్మవార్లకు సారె ఒడిబియ్యం సమర్పణ శ్రీ చక్రాలకు మహా కుంకుమార్చన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు కావున భక్తులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని ఆ అమ్మవారి స్వామి వాళ్ళ కృపకు పాత్రులు కాగలరని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి సుభద్ర బూరుగు తిరుమల్ గాయత్రి దంపతులతో పాటు అర్చకులు శ్రీపెరంబదూరి శ్రీనివాస్ పెందుర్తి మధుసూదనా చారి మర్రి పెల్లి రంగాచార్యులు ముత్యాల గంగాధర్ ఇల్లందుల వెంకట్రాములు పడాల వెంకటేశ్వరరావు కోటగిరి మహేష్ రమణ పురుషోత్తం చిలుక గంగాధర్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఎస్ సి పరీక్ష కేంద్రం లో మౌలిక వసతులను తనిఖీ...

### జిల్లా విద్యాశాఖ అధికారి రాములు

జగిత్యాల మార్చి 13 (వుదయం ప్రతినిధి) తేదీ 14 3 2026 శనివారం నుండి ప్రారంభం కానున్న ఎస్ ఎస్ సి పరీక్షాల కేంద్రాలలో విద్యార్థుల సౌలభ్యం కోసం మౌలిక వసతుల ఏర్పాటుకై జిల్లా కేంద్రంలోని లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురానిపేట పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము సందర్శించి పరీక్ష నిర్వహించే తరగతి గదులను తాగునీటి సదుపాయాన్నివెంటిలేషన్ ను విద్యుత్ సౌకర్యాన్ని అదేవిధంగా మూత్రశాలల శుభ్రత నిర్వహణను పరిశీలించి అచటి ఉపాధ్యాయులతో సమీక్ష చేస్తూ తప్పనిసరిగా అన్ని సౌకర్యాలు విద్యార్థులకు కల్పించగలరని సూచించారు ఇట్టి కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

# జాతీయ సదస్సులో రామకృష్ణ విద్యార్థి ప్రతిభ



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ హైదరాబాద్ లో కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ ఫ్యాకల్టీ ఆధ్వర్యంలో స్థిరమైన అభివృద్ధి కోసం వ్యాపార పరివర్తన అనే అంశంపై ఒకరోజు జాతీయ సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి బాలకృష్ణారెడ్డి విచ్చేశారు విశిష్ట అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారు జెఎస్ రంజన్ పాల్గొన్నారు ముఖ్య కొత్తగా సుదర్శన కుంట్లూరు లడ్డు వ్యాకరణం లో జరుగుతున్న సాంకేతిక పరిణామాలు డిజిటల్ మార్పులు స్థిరమైన అభివృద్ధి అవసరంపై విష్యుతంగా వివరించారు ఇట్టి సదస్సుకు అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ వైస్ చైర్మన్ ఘంటా చక్రపాణి విచ్చేసి మాట్లాడుతూ ఇలాంటి జాతీయ సదస్సులు విద్యార్థులు అధ్యాపకులకు కొత్త ఆలోచనలు పరిశోధనలు అవకాశాలు కల్పిస్తాయన్నారు ఇట్టి జాతీయ సదస్సులో జగిత్యాల జిల్లాకు చెందిన రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థిని సుహానా కౌసర్ బీకాం ద్వితీయ సంవత్సరం విశేష ప్రతిభ కనబరిచింది ఆమె డిజిటల్ మార్కెటింగ్ అనే అంశంపై తన పరిశోధన పత్రాన్ని సమర్పించి సెమినార్లు అద్భుతమైన ప్రజెంటేషన్ ఇవ్వడంతో అక్కడ హాజరైన ప్రొఫెసర్ల పరిశోధకుల ప్రశంసలను అందుకుంది ఆమె సమర్పించిన పరిశోధన పత్రం ఉత్తమ పరిశోధన పత్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందినట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో సదస్సు డైరెక్టర్ ఐ ఆనంద్ పవర్ కామర్స్ విభాగానికి చెందిన రవీంద్ర సలాం సహా విద్య వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రొఫెసర్ పరిశోధకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో జాతీయ సదస్సులో పాల్గొన్నారు సుహానా కౌసర్ సాధించిన విజయంపై రామకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ డైరెక్టర్ పల్లెర్ల నరేష్ ప్రిన్సిపాల్ కొప్పుల రాజేందర్ కామర్స్ అధ్యాపకులు ప్రజెంటేషన్ అందించిన విద్యార్థిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు

# గృహ వినియోగ వంట గ్యాస్ సిలిండర్లు సరిపడా అందుబాటులో ఉన్నాయి...

### జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

### జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత




జగిత్యాల మార్చి 13 (వుదయం ప్రతినిధి) పౌరసరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు అదనం కలెక్టర్ బిఎస్ లత జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అధ్యక్షతన జిల్లా సమైక్యత కార్యాలయంలో గ్యాస్ ఏజెన్సీ యజమానులు సేల్స్ ఆఫీసర్లు జిల్లా తాసిల్దార్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశంలో మదన కలెక్టర్ బిఎస్ లతా మాట్లాడుతూ ఇబ్బందులు లేవని జిల్లాలో సరిపడా గృహ వినియోగ డొమెస్టిక్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు అలాగే పట్టణాలలో గృహ వినియోగ డొమెస్టిక్ వంటగ్యాస్ సిలిండర్లు బుకింగ్ సమయం 25 రోజులు గ్రామాలలో 45 రోజులు డెలివరీ చేయబడును అని తెలిపారు అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్యాస్ వ్యాపారం గోదాం నందు సిసి కెమెరాలు ఉంచుతామని తెలిపారు జిల్లాలో గృహ వినియోగ డొమెస్టిక్ 100 గ్యాస్ సిలిండర్ అక్రమంగా నిలువ తరలించకుండా ఈసీ ఆక్ట్ క్రమం చట్టపరమైన చర్యలు తీసుకోబడనని తెలిపారు ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులు జిల్లా అధికారి పోలీస్ సిబ్బంది పౌరసరఫరాల క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు

# కౌన్సిల్ సాధారణ సమావేశం...



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం చైర్ పర్సన్ తిరుమల వసంత అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశంలో 35 అంశాలను పొందుపరచగా అందులో 34 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు సమావేశంలో పట్టణంలోని అన్ని వార్డులలో మురికి కాలువలు శుభ్రం చేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వాడు సభ్యులందరూ కోరారు అనంతరం చైర్ పర్సన్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని వార్డులలో మురికి కాలువలు శుభ్రం చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత వైస్ చైర్మన్ మహమ్మద్ షాహిద్ ఉల్ అహ్మద్ కమిషనర్ రవీందర్ కౌన్సిల్ సభ్యులు డివై ఈఈ మేనేజర్ జే ఏ ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల కార్యవర్గానికి ఘన సన్మానం

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ మార్చి 13 (వు దయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు గజిని శీను, ఉపాధ్యక్షులుగా జంగిల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రవీందర్ యాదవ్, కోశాధికారి జంగిలి ఆనంద్, ఏ కుల శ్రీను, మట్ట శ్రీనివాస్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు మావిళ్ళ గణేష్, ఉపాధ్యక్షులుగా ప్రవీణ్, రవి, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య లను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్, జిల్లా అధ్యక్షులు జంగిలి నిరంజన్, జిల్లా కమిటీ నాయకులు కానుగుల జోగయ్య, తో పాటు నాయకులు హనుమంతు నాయక్ నిరంజన్, తో పాటు పలువురు ఉన్నారు

# ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



గద్వాల మార్చి 13 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల్ జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గద్వాల్ మండలంలోని మదనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా సంస్థకు చెందిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ బి. శ్రీనివాసులు, డి. లక్ష్మణ స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులు కొనుగోలు చేసే వస్తువులు, సేవల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. నకిలీ వస్తువులు, నాణ్యత లేని వస్తువులు కొనుగోలు చేసినప్పుడు వినియోగదారులకు ఉన్న న్యాయపరమైన హక్కులు, వాటి రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వినియోగదారుల కమిషన్ గురించి వివరించారు. అలాగే వినియోగదారుల సంరక్షణ చట్టం ప్రకారం వినియోగదారులకు ఉన్న హక్కులు ? భద్రతా హక్కు, సమాచారం పొందే హక్కు, ఎంపిక హక్కు, వినిపించే హక్కు, పరిహారం పొందే హక్కు, వినియోగదారుల విద్య హక్కు గురించి గ్రామ ప్రజలకు సవివరంగా తెలియజేశారు. ఎవరైనా మోసపూరిత వ్యాపారాలకు గురైతే వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని తెలిపారు.

# వెల్ఫేర్ బోర్డు ద్వారా ప్రభుత్వమే సంక్షేమ పథకాలు అందించాలి

## సి ఐ టి యు డిమాండ్



గద్వాల మార్చి 13 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ద్వారా మాత్రమే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పేరు నరసింహ, వివి నరసింహ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం లో ఏవో భూపాల్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా కాకుండా వెల్ఫేర్ బోర్డు ద్వారా మాత్రమే అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడం వల్ల అనర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అవినీతి ఎక్కువగా జరుగుతున్నదని, కార్మికులకు ఎటువంటి ఉపయోగం లేని సిఎస్సి హెల్త్ టెస్టులు చేస్తూ 500 కోట్లు వెల్ఫేర్ బోర్డు సెస్సు నిధులను దుబారా చేశారని విమర్శించారు. కేంద్ర చట్టం, రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు, సీఎస్సీ సంస్థకు భవన నిర్మాణ కార్మికుల వందల కోట్ల రూపాయలు కట్టపెట్టడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వం, కార్మిక శాఖ అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి ఎలాంటి గుర్తింపు లేని ఇన్సూరెన్స్ కంపెనీలకు స్కీములు అప్పగించి కార్మికుల నోట్లో మట్టి కొడుతున్నారని విమర్శించారు. వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మిక శాఖతో సంబంధం లేకుండా చేయడం వల్ల అనర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఇప్పటికే జోగులాంబ గద్వాల జిల్లాలో పెళ్లి కానుక, ప్రసూతి కానుక, ప్రమాదవశాత్తు మరణాలకు సంబంధించిన పరిహారాలు అనర్హులకు దక్కుతున్నాయని తెలిపారు. సహజ మరణాలను సైతం ప్రమాద మరణాలుగా చిత్రీకరించి అధికార యంత్రాంగం, మధ్య దళారులు, కోట్లాది రూపాయల అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కావున ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 12 ను సవరించి ఇన్సూరెన్స్ కంపెనీలకు కాకుండా ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అందించాలని, పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ నిధులు వెంటనే విడుదల చేయాలని, రెన్యూవల్ కానీ కార్మికుల లేబర్ కార్డ్ లను యుద్ధ ప్రాతిపదికన రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాంటన్న, దేవదాసు, తిమ్మన్న, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు లేవా



గద్వాల మార్చి 13 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని గ్రామ పంచాయతీలు అన్ని మున్సిపాలిటీలు అన్ని వార్డులు అభివృద్ధి చేయుటకు సమానం. కానీ అధికారం వచ్చాక నా పార్టీ నీ పార్టీ అంటూ వార్డులను పంచుకొని అభివృద్ధికి తిలోదకాలు పలుకుతున్నారు. నా పార్టీ కాదు ప్రజల ముఖ్యం అన్న ప్రతిపక్ష కౌన్సిలర్లకు ప్రభుత్వం సహకరించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గద్వాల 12 వార్డ్ గంటగేరి కౌన్సిలర్ డ్రైనేజీ విషయంలో రెండు రోజులు జెసిబి అవసరమని రెండు రోజుల నుంచి మున్సిపల్ చుట్టూ తిరిగిన ఫలితం లేదని తెలిసింది. దీనికి సంబంధించి ఈ నెల రెండున ఒక అప్లికేషన్ కూడా ఇచ్చాను. స్పందించని మున్సిపల్ కమిషనర్ 99 రోజులు 10 సూత్రాలు సమగ్ర అభివృద్ధి మార్గాలు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేను ఈ డ్రైనేజీ ని క్లీన్ చే

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది

## రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లి మార్చి 13(వుదయం జిల్లా ప్రతినిధి)మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మహాదేవపూర్ మండలంలోని గిరిజన సంక్షేమ భవన్‌లో కుట్టు మిషన్ల శిక్షణా కార్యక్రమం, స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజీ పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీదర్ బాబు మాట్లాడుతూ మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా సంఘాలకు ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖల ద్వారా రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు మరియు ఉద్యాన యాంత్రీకరణ పరికరాలను అందజేశారు. మహిళలు శిక్షణతో పాటు ఉత్పత్తి సాధనకు కూడా మహిళలు కృషి చేయాలని సూచించారు. త్వరలోనే కాటారం, మంథని ప్రాంతంలో గార్మెంట్స్ చిన్న ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మహాదేవపూర్ ప్రాంతంలో అగరుబత్తుల తయారీకి సంబంధించిన పెద్ద అగరు వత్తుల కంపెనీ ద్వారా మహిళలకు శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. శిక్షణ పొందిన మహిళలు నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసినప్పుడే వాటికి మంచి మార్కెట్ లభిస్తుందని, తద్వారా లాభాలు పొందవచ్చని మంత్రి తెలిపారు. రాజీవ్ యువశక్తి ద్వారా డైరీ ఉత్పత్తులపై కూడా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఒక సమగ్ర వ్యవస్థ ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. మహిళా శక్తి క్యాంటీన్లు సక్రమంగా నిర్వహించకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు త్వరలోనే పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు, వాటి నిర్వహణకు అవసరమైన శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే వదినపల్లి, నాచారం ప్రాంతాల్లో సోలార్ పవర్ స్టేషన్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి ఈ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేస్తోందని మంత్రి తెలిపారు. రైతులకు రైతు భరోసా పథకం, సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నామని చెప్పారు. అలిమ్ సమస్త సంస్థ మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలను ముందుకు తీసుకెళ్తోందని మంత్రి అభినందించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణతో పాటు వివిధ సంస్థలను పరిచయం చేయాలని సూచించారు. వయాట్రీస్ మరియు అలిమ్ సంస్థల ద్వారా మూడు మండలాల్లో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కుట్టిన వస్త్రాలను మార్కెటింగ్ చేయడానికి కూడా అలిమ్ సంస్థ ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, గ్రంథాలయాలు సంస్థ చైర్మన్ రాజబాబు, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజబాబు, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, సర్పంచ్ హసీనా భాను తదితరులు పాల్గొన్నారు.

# 19 గ్యాస్ సిలిండర్లు సీజ్, 7 హోటల్స్ పై కేసులో నమోదు.... అదనపు కలెక్టర్ డి.వేణు



పెద్దపల్లి, మార్చి-13 (వుదయం ప్రతినిధి) గోదావరిఖని ప్రాంతంలో నిర్వహించిన తనిఖీల్లో 19 సిలిండర్లు సీజ్ చేసి, 7 హోటల్స్ పై కేసులను నమోదు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ డి.వేణు ఒక ప్రకటనలో తెలిపారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం గోదావరిఖని ప్రాంతంలోని వివిధ హోటల్స్ లో తనిఖీలు నిర్వహించడం జరిగిందని , గృహ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న 7 హోటల్స్ పై కేసులు నమోదు చేసి 19 సిలిండర్లు సీజ్ చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# మృతదేహంపై పూలమాల వేసిన మాజీ ఎంపీపీ.




ఖానాపురం, మార్చి 13 (వుదయం ప్రతినిధి ): మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన వల్లే ఐలమ్మ(82) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి రమేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బూస అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో సిసి రోడ్డు నిర్మాణం.

## సర్పంచ్ ఎలగందుల రాజు.





ఖానాపురం, మార్చి 12 (వుదయం ప్రతినిధి):మండలంలోని రాగంపేట గ్రామంలో ఎన్ఆర్ఈ జీఎస్ పథకంలో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణానికి గ్రామంలోని మట్టి రోడ్లను డోజర్ సహాయంతో సదును చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ఎలగందుల రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కావలి రమేష్,వార్డు సభ్యులు గొడ్డేటి రాంబాబు, వాంకుడోత్ వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ మీసం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల,పట్టణాల సర్వతోముఖాభివృద్ధికి సర్పంచ్ లు, కౌన్సిలర్లు పనిచేయాలి.

**-దేశంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చడానికి కృషి చేయాలి**

**99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



మహబూబాబాద్ జిల్లా,మార్చి 12,వుదయంజిల్లా ప్రతినిధి.గ్రామాల్లోని సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు గ్రామ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క× అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని పి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా నూతనంగా ఎన్నికైన మహబూబాబాద్ జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు మహిళా, శిశు సంక్షేమ, సెర్ప్, వైద్య ఆరోగ్య, విద్యా మరియు సంక్షేమ శాఖలు, పర్యావరణ, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మార్కెటింగ్, సహకార, పౌర సరఫరాల, మున్సిపల్ (పురపాలక), పంచాయతీ రాజ్, పోలీస్ రవాణా, గృహ నిర్మాణ, విద్యుత్, యువజన మరియు క్రీడా శాఖల పై శిక్షణ తరగతులు నిర్వహించగా మహిళా, శిశు సంక్షేమం, వైద్యం పై శిక్షణ కార్యక్రమాన్ని ఉదయం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రారంభించారు. జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు 12 శాఖలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రతి సర్పంచ్ కృషి చేయాలని అన్నారు. దేశానికి పట్టుకొమ్మలే గ్రామాలని గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాన్ని సొంత ఇంటితో భావించుకోవాలని, ప్రజా ప్రతినిధులు స్వార్థం కోసం పనిచేయకుండా ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ప్రజా ప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని, పూర్తిస్థాయిలో సేవలు అందించినప్పుడే ప్రజల గుర్తింపు లభిస్తుందని అన్నారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం 6 వందల కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు కేటాయించిందని, మరో 12 వందల కోట్ల రూపాయలు రావాల్సి ఉన్నాయని ఆ నిధులను తీసుకోరావడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామాలలో ప్రజా ప్రతినిధుల ప్రాతినిధ్యం లేకపోయినప్పటికీ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఒక వెయ్యి మూడు కోట్ల రూపాయలను కేటాయించిందని, ఆనాడు చేసిన పనులకు కొంత మేరకు బిల్లులు చెల్లించగా జరిగిందన్నారు, ఇటీవల సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినప్పటికీ నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 దృష్టిలో ఉంచుకొని సర్పంచులకు, పురపాలక కౌన్సిలర్లకు 12 శాఖలపై అవగాహన కల్పించడానికి ఈ శిక్షణను ఏర్పాటు చేశామని, శిక్షణలో అవగాహన చేసుకున్న ప్రజాప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తించడానికి తొమ్మిది రకాల అంశాలను పొందుపరచిందని, వాటిని అవగాహన చేసుకుని ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తింపు పొందడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్తమ గ్రామపంచాయతీ కోటి రూపాయలు, మరో రెండు గ్రామపంచాయతీలకు అదనంగా నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందని వివరించారు. మారుమూల గ్రామాలు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని సీతక్క తెలిపారు. శిక్షణ శిబిరానికి గైర్హాజరైన వారికి వారి యొక్క వివరాలు తెలుసుకొని మళ్ళీ తరగతులు నిర్వహించాలని, కలెక్టర్కు సూచించారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి గ్రామాలు , పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామాల అభివృద్ధి విషయంలో సర్పంచుల పాత్ర కీలకం,ప్రభుత్వ ఫలాలు నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా,చొరువ చూపాలి,శిక్షణలో నేర్చుకున్న ప్రతి విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు,జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్× ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి విజయవంతం చేయడం కోసం పక్క ప్రణాళికతో జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, ఎం.ఎల్.సి తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ బానోత్ మురళీ నాయక్,× తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన గ్రామపంచాయతీ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్ వైస్ చైర్మన్లు ను ఉద్దేశించి ప్రసంగించి గ్రామాలు పట్టణాల అభివృద్ధి కోసం తీసుకోవలసిన చర్యలపై సూచనలు సలహాలు ప్రసంగాల ద్వారా అందించారు. అనంతరం శిక్షణ తరగతులకు హాజరైన వారికి శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంబంధిత అధికారులు సవివరంగా అభివృద్ధిపై తీసుకోవలసిన పనుల గురించి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు, రెవిన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి, వైస్ చైర్మెన్ సూర్నపు సోమయ్య, జెడ్పిసిఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా అధికారులు, జిల్లా అధికారులు,మునిసిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్ లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత





## రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 13(వుదయం జిల్లా ప్రతినిధి)**

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.శుక్రవారం మహాదేవపూర్ మండలంలోని గిరిజన సంక్షేమ భవన్‌లో కుట్టు మిషన్ల శిక్షణా కార్యక్రమం, స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజీ పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీదర్ బాబు మాట్లాడుతూ మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా సంఘాలకు ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖల ద్వారా రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు మరియు ఉద్యాన యాంత్రీకరణ పరికరాలను అందజేశారు.మహిళలు శిక్షణతో పాటు ఉత్పత్తి సాధనకు కూడా మహిళలు కృషి చేయాలని సూచించారు. త్వరలోనే కాటారం, మంథని ప్రాంతంలో గార్మెంట్స్ చిన్న ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మహాదేవపూర్ ప్రాంతంలో అగరుబత్తుల తయారీకి సంబంధించిన పెద్ద అగరు వత్తుల కంపెనీ ద్వారా మహిళలకు శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. శిక్షణ పొందిన మహిళలు నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసినప్పుడే వాటికి మంచి మార్కెట్ లభిస్తుందని, తద్వారా లాభాలు పొందవచ్చని మంత్రి తెలిపారు. రాజీవ్ యువశక్తి ద్వారా డైరీ ఉత్పత్తులపై కూడా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఒక సమగ్ర వ్యవస్థ ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. మహిళా శక్తి క్యాంటీన్లు సక్రమంగా నిర్వహించకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు త్వరలోనే పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు, వాటి నిర్వహణకు అవసరమైన శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే వదినపల్లి, నాచారం ప్రాంతాల్లో సోలార్ పవర్ స్టేషన్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి రైతులకు రైతు భరోసా పథకం, సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నామని చెప్పారు.అలిమ్ సమస్త సంస్థ మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలను ముందుకు తీసుకెళ్తోందని మంత్రి అభినందించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణతో పాటు వివిధ సంస్థలను పరిచయం చేయాలని సూచించారు. అలిమ్ సంస్థల ద్వారా మూడు మండలాల్లో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కుట్టిన వస్త్రాలను మార్కెటింగ్ చేయడానికి కూడా అలిమ్ సంస్థ ముందుకు రావాలని కోరారు. కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, గ్రంథాలయాలు సంస్థ చైర్మన్ రాజబాబు, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజబాబు, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, సర్పంచ్ హసీనా భాను పాల్గొన్నారు.

## గుండ్రపల్లిలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**చండూరు, మార్చి13 (వుదయం విలేఖరి)**

చండూరు మండలంలోని గుండ్రపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఉత్సాహంగా కొనసాగుతోంది. శిబిరంలో భాగంగా శుక్రవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో పర్యటించి పచ్చదనం, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం, చెట్లు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గన్‌శ్యామ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి శిబిరాలు విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, కళాశాల సిబ్బంది బాల సైదులు,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు ,పద్మజ,జ్యోతి,సునీత,ప్రమీల,సంధ్య, వెంకన్నతో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




## మృతదేహంపై పూలమాల వేసిన మాజీ ఎంపీపీ

**ఖానాపురం, మార్చి 13 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన వల్లే ఐలమ్మ(82) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి రమేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బూస అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, మార్చి 13 (వుదయం జిల్లా ప్రతినిధి):**

జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని, కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి రెస్పాన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో గ్యాస్ పంపిణీ, నిల్వలు మరియు భద్రతా ప్రమాణాలపై టాస్క్ ఫోర్స్ నిరంతరం నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలో మొత్తం 15 ఏజెన్సీలు ఉన్నాయి. 3.15 లక్షల డొమెస్టిక్, 1,452 కమర్షియల్ కనెక్షన్లతో పాటు 61,913 దీపం, 4,179 ఉజ్వల కనెక్షన్లు ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు.బుకింగ్ గడువు: నిబంధనల ప్రకారం తదుపరి బుకింగ్‌కు పట్టణాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల కాలపరిమితి ఉంటుంది.హాస్టళ్లకు ప్రాధాన్యం: ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో గ్యాస్ కొరత రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డీసీపీ అంకిత కుమార్, వివిధ శాఖల అధికారులు, ఎల్పీజీ డీలర్ల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.




## పరీక్షల వేళ విద్యార్థినులకు ఇబ్బందులు రానివ్వొద్దు

**కొత్తగూడ మార్చి 13(వుదయం ప్రతినిధి ):**

పరీక్షల వేళ విద్యార్థినులకు ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన ఆహారం త్రాగునీరు అందించాలని ఎంపీడీవో మున్వర్ అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలోని ఎస్టీ ప్రభుత్వ బాలికల కళాశాల వసతి గృహాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) మున్వర్ సందర్శించారు. తనిఖీలో భాగంగా హాస్టల్‌లోని ప్రతి విభాగాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతుందా లేదా అని తనిఖీ చేశారు. వంటశాల, మరుగుదొడ్ల నిర్వహణ మరియు డార్మిటరీ గదులను పరిశీలించి, పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.త్రాగునీటి సరఫరా ,ఇతర వసతులను అడిగి తెలుసుకున్నారు.వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో విద్యార్థినులు చదువుపై దృష్టి సారించేలా ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని వార్డెన్ మరియు సిబ్బందిని ఆదేశించారు.విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు నిరంతరం అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. "ప్రభుత్వ హాస్టళ్లలో చదివే విద్యార్థినుల ఆరోగ్యం, చదువు విషయంలో రాజీ పడకూడదనీ . పరీక్షల సమయంలో విద్యార్థినులకు అన్ని వసతులు కల్పించడమే మా ప్రాధాన్యత అని అన్నారు. ఈ తనిఖీల్లో కొత్తగూడ మండల పంచాయతీ కార్యదర్శి సుమన్ సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటిన ఏసీపీ సారంగపాణి



**మధిర మార్చి 13, వుదయం ప్రతినిధి,**

ఖమ్మం జిల్లా మధిర రూరల్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏసీపీ సారంగపాణి ఆధ్వర్యంలో మామిడి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా ఏసీపీ సారంగపాణి పేర్కొన్నారు.చెట్లు నాటడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చని,భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రతిజ్ఞ చేశారు.చెట్లు పెంచడం ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని అధికారులు తెలిపారు. రూరల్ సీఐ మధు టౌన్ సిఐ రమేష్ ఎస్సైలు లక్ష్మీ భార్గవి,రమేష్,వెంకన్న, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన 41 గ్యాస్ సిలిండర్లు సీజ్

**సూర్యాపేట, మార్చి 13(వుదయం)**

సూర్యాపేట పట్టణంలో అక్రమంగా నిల్వ ఉంచిన 41 గ్యాస్ సిలిండర్లను పోలీసులు సీజ్ చేశారు. నమ్మదగిన సమాచారంతో పట్టణంలోని పీఎస్ఆర్ సెంటర్ వద్ద ఉన్న ఓ షాపులో పట్టణ పోలీసులు, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 21 గృహ వినియోగ సిలిండర్లు, 20 వాణిజ్య సిలిండర్లు అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు.ఈ ఘటనకు సంబంధించి అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపీఎస్ తెలిపారు..జిల్లాలో గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎస్పీ తెలిపారు. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగించరాదని సూచించారు. గ్యాస్ ఏజెన్సీలు అప్రమత్తంగా ఉండాలని, నకిలీ వ్యక్తులకు సిలిండర్లు ఇవ్వకూడదని హెచ్చరించారు.

# నెరవేరిన ఏజెన్సీ విద్యార్థుల కల

**కొత్తగూడ,మార్చి 13 (వుదయం ప్రతినిధి):**

ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల దశాబ్దాల కల నెరవేరింది. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక చొరవతో కొత్తగూడ మండల కేంద్రానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరైంది. ఈ శుభవార్త తెలియగానే మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. సంబరాల్లో విద్యార్థులు, నాయకులు మండల కేంద్రంలోనీ అంబేద్కర్ సెంటర్ లో విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కల చిత్రపటాలకు (పాలాభిషేకం) చేసి తమ కృతజ్ఞతలు చాటుకున్నారు. ఇప్పటివరకు డిగ్రీ చదవాలంటే ఈ ప్రాంత విద్యార్థులు దూర ప్రాంతాలైన నర్సంపేట లేదా మహబూబాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు స్థానికంగానే కళాశాల ఏర్పాటు కావడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య చేరువ కానుంది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ మాట ఇస్తే తప్పని నాయకురాలు సీతక్క" అని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని విద్యార్థుల భవిష్యత్తు కోసం మంత్రి సీతక్క చేస్తున్న కృషి అమోఘమని కొనియాడారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడా గంగారం మండలాల విద్యార్థులు డిగ్రీ విద్యను అభ్యసించాలంటే నర్సంపేట మహబూబాబాద్ పట్టణ ప్రాంతాల్లోకి వెళ్లి చదివేవారనీ కానీ నేడు మంత్రి సీతక్క చోరవతో నేడు కొత్తగూడా మండల కేంద్రానికి డిగ్రీ కళాశాల మంజూరు కావడం సంతోషదాయకమని అన్నారు. ఇక మీదట విద్యార్థులు పట్టణాలకు వెళ్లి డిగ్రీ విద్యను అభ్యసించాల్సిన అవసరం లేదని,మారుమూల అటవీ ప్రాంతాల్లో సైతం విద్యార్థులు రాణించాలనే మంత్రి సీతక్క ఆశయానికి ఈ నిధుల మంజూరు నిదర్శనమని స్థానిక నేతలు కొనియాడారు. కొత్తగూడ మండలానికి ఐదు కోట్ల రూపాయలతో డిగ్రీ కళాశాల మంజూరు చేయడంవల్ల ఈ ప్రాంత విద్యార్థుల కల నెరవేరిందని, విద్యా హబ్‌గా మారుతుందని విద్యార్థి లోకం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా నాయకురాలు శ్రీ కుంజ కుసుమాంజలిసూర్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్లా నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరనేని వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్,కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కర్ర జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజం సారంగం,కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్ రావు, మల్లెల రణధీర్, యువ నాయకులు ప్రశాంత్ రెడ్డి, యాదగిరి కిరణ్ కూమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కల్తీ వంట నూనెపై తనిఖీలు

కోదాడ, మార్చి 13:(వుదయం )సూర్యాపేట జిల్లా ఫుడ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసి ఉంచిన వంట నూనెలపై శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. జోనల్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారి పోలీసులతో కలిసి పరిశీలనలు చేపట్టారు.ఫిర్యాదు నేపథ్యంలో వంట నూనెను రవాణా చేస్తున్న ఒక ఆటో మరియు ట్యాంకర్ వాహనాన్ని పరిశీలించారు. ఇన్వాయిస్ బిల్ ఆధారంగా ట్యాంకర్‌లో ఉన్నది స్వీట్ ఆయిల్ కాకుండా రైస్ బ్రాన్ రిఫైన్డ్ ఆయిల్ అని గుర్తించారు. ట్యాంకర్ నుంచి టిన్ డబ్బాల్లో నూనె నింపి ఆటోలో నిల్వ చేసినట్లు తెలిసింది. ఈ నూనెను కోదాడలో ఎవరికి సరఫరా చేయాల్సి ఉందో ఇంకా నిర్ధారించాల్సి ఉంది.పరిశీలనలో ట్యాంకర్‌కు FSSAI లైసెన్స్ ఉన్నప్పటికీ ఆటో వాహనానికి లైసెన్స్ లేకపోవడం గుర్తించారు. ట్యాంకర్‌లో రవాణా సమయంలో సరైన లాకింగ్ లేదా సీలింగ్ వ్యవస్థ లేకపోవడం కూడా గమనించారు.ట్యాంకర్ మరియు ఆటో వాహనాల నుంచి వంట నూనె నమూనాలను సేకరించి పరీక్షల కోసం స్టేట్ ఫుడ్ లాబొరేటరీ, హైదరాబాద్ కు పంపించారు. పరీక్షల్లో కల్తీ నిర్ధారణ అయితే సంబంధితులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు తెలిపారు.ఆహార పదార్థాల్లో కల్తీపై అనుమానం ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని జోనల్ ఫుడ్ కంట్రోలర్ సూచించారు. ఫిర్యాదుల కోసం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి. ప్రభాకర్ (మొబైల్: 91332 91926) ను సంప్రదించాలని తెలిపారు.

## కల్తీ మోసాలను అరికట్టాలి: బడుగుల సైదులు



**కోదాడ, మార్చి 13(వుదయం)**

వ్యాపారాలలో జరుగుతున్న నకిలీ, కల్తీ మోసాలను తక్షణమే అరికట్టాలని సామాజిక, ఆర్థిక విశ్లేషకులు బడుగుల సైదులు అన్నారు. మార్చి 15న జరగనున్న అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కోదాడలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆన్లైన్, ఆఫ్లైన్ మార్కెట్లలో జరుగుతున్న మోసాలపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 1986, 2019 వినియోగదారుల రక్షణ చట్టాల ప్రకారం వినియోగదారులకు నాణ్యత, ధర, భద్రతపై చట్టబద్ధ హక్కులు ఉన్నాయని తెలిపారు. వస్తువులు లేదా సేవల్లో లోపాలు ఉంటే వినియోగదారుల కోర్టులను ఆశ్రయించవచ్చని, అలాగే కన్జ్యూమర్ హెల్ప్‌లైన్ నంబర్ 1915కు ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. “సురక్షిత ఉత్పత్తులు -నమ్మకమైన వినియోగదారులు” అనే థీమ్‌తో జరగనున్న సందర్భంగా వినియోగదారుల హక్కులపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం




**వుదయం, హనుమకొండ :**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నాల్గవ రోజు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ శాస్త్రవేత్తలు ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిణామాలపై ఉపన్యాసాలు అందించారు.ఎన్ఐటీ వరంగల్‌కు చెందిన డాక్టర్ రాజేష్ కన్నా “గ్రీన్ అండ్ సస్టైనబుల్ కెమిస్ట్రీ ఫర్ క్లీన్ ఎనర్జీ” అంశంపై ప్రసంగిస్తూ పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ కెమిస్ట్రీ ప్రాముఖ్యతను వివరించారు. సిఎస్ఐఆర్-సిఐఐఎం హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ జొన్నల కోటేష్ ఔషధ మొక్కల పరిశోధన నుంచి పరిశ్రమల వరకు జరిగే ప్రక్రియలను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరతపై అపోహలు వద్దు

### మంత్రి ఉత్తమ్

**సూర్యాపేట, మార్చి 13(వుదయం)**

రాష్ట్రంలో ఎల్‌పీజీ గ్యాస్ కొరత ఉందనే ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరాపై ప్రజలు గందరగోళానికి గురి కావద్దని, రాష్ట్రంలో సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. అమెరికా-ఇరాన్ యుద్ధం కారణంగా గ్యాస్ కొరత వస్తుందనే సోషల్ మీడియా ప్రచారం పూర్తిగా తప్పుడు సమాచారమని అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్యాస్ నిల్వలు బాట్లింగ్ ప్లాంట్లలో సమృద్ధిగా ఉన్నాయని, అవసరానికి మించి బుకింగ్స్ చేయవద్దని వినియోగదారులకు సూచించారు.గ్యాస్ నిల్వలు దాచిపెట్టి బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటివరకు అక్రమ గ్యాస్ వ్యాపారాలపై రాష్ట్రవ్యాప్తంగా 288 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీలతో సరఫరా పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సరఫరా పై మానిటరింగ్ కమిటీ ద్వారా పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# పెంచిన మెస్ బిల్లులను తగ్గించాలి : ఎస్ఎఫ్ఐ

**వుదయం, హనుమకొండ :**

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పై శాసనమండలి లో మాట్లాడాలి ,ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ,ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ , మంద శ్రీకాంత్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి సాయికుమార్ బిరెడ్డి జస్వంత్ ఉపాధ్యక్షులు పున్నం పృధ్వి అరవిందు రాహుల్ సురాజ్ రాఘవేందర్ సాయి మోక్షిత్ తదితరులు పాల్గొన్నారు

